

మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి


మహదేవపూర్, అక్టోబర్ 17 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమమని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దంపేటలో బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకోలేదని, పుట్ట మధు చొరవతోనే మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనను చూసి ప్రజలు ఓట్లు వేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కిరణ్ కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కురుసం సత్య సాగర్, బుచ్చయ్య, నాయుడు, తుంగ నిరంజన్, జిముడ ఎర్రయ్య, మల్లయ్య, ఎల్లయ్య, పాపయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పొనగల్లులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## గండ్ర గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

రేగొండ, అక్టోబరు 17 : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం మండలంలోని పొనగల్లులో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించాయి. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పదేళ్ల పాలన, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సామాల పాపిరెడ్డి, గంట్ల రమణారెడ్డి, సర్పంచ్ గంపల సుమలత, నాయకులు గంపల భాస్కర్, గంపల లింగయ్య, తిరుపతిగౌడ్, చంద్రాకర్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్

## డ్రోన్ ద్వారా మందు పిచికారీ సులభం

గణపురం, అక్టోబర్ 17 : రైతులు పంటలకు డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేయడం ఎంతో సులభమని కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు. భారతీయ పరిశోధన స్థానం రాజేంద్రనగర్ హైదరాబాద్, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పరశురాంపల్లి గ్రామంలో రైతులకు డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఎకరా పొలానికి 5 నుంచి 6 నిమిషాల్లో పిచికారీ పూర్తవుతుందని, పురుగు మందులు కూడా ఆదా అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, రైతులు తిరుపతిరెడ్డి, సాగర్, మోహన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మల్లయ్య, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూడైస్‌లో పేరుంటేనే పది పరీక్షలకు అనుమతి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 17 : ఏకీకృత జిల్లా పాఠశాల విద్యా సమాచారం (యూడైస్)లో పేరు నమోదై ఉంటేనే పదో తరగతి పరీక్షలకు అనుమతి ఇస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రాంకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఫీజు చెల్లించిన తర్వాత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ పరీక్షల విభాగానికి విద్యార్థుల పేర్లు, ఇతర వివరాలతో కూడిన నామినల్ రోల్స్‌ను పంపించాల్సి ఉండేదన్నారు. ప్రస్తుతం యూడైస్‌లోని డాటానే నామినల్ రోల్స్‌గా పరిగణనలోకి తీసుకుంటామని, అందువల్ల ఈ నెల 28లోపు అన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని డీఈవో సూచించారు.

## నేడు పలిమెల మండల సమావేశం

పలిమెల, అక్టోబర్ 17 : మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రకాశ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- **కోడ్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలి**
- **భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 17 : జిల్లాల్లో అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో ఆయన ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, కోడ్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, పొరపాట్లు జరగకుండా సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు, నియమ నిబంధనలు పాటించాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటు గోప్యతకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈవీఎంలు, వీవీప్యాట్‌ల వినియోగంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీపీవో సామ్యూల్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీపీఆర్వో శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- **విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**
- **అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

కృష్ణకాలనీ, అక్టోబర్ 17 : భూపాలపల్లి పట్టణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఖాళీ నివేశన స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరగడం, మురికి కాలువల్లో నీరు ఉండటం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముందన్నారు. సిబ్బంది వెంటనే వీటిని గుర్తించి యాజమానులకు సమాచారమందించి పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఒకవేళ వారు స్పందించని పక్షంలో సిబ్బంది చెత్తాచెదారాన్ని తొలగించి యాజమానులకు జరిమానా విధించాలని ఆదేశించారు. అలాగే పట్టణంలో ఫుట్‌పాత్ ఆక్రమణలను తక్షణమే తొలగించాలన్నారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై తగిన చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను వార్డు ఆఫీసర్స్ సందర్శించి మౌలిక వసతులు, మరుగుదొడ్లు, ర్యాంప్స్, విద్యుత్, మంచినీరు, ఫర్నిచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు సూచించారు. సమావేశంలో భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, టీపీవో సునీల్, టీవో మానస, మేనేజర్ స్వామి, ఆర్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

టేకుమట్ల, అక్టోబర్ 17 : మండలంలోని రాఘవరెడ్డిపేటలో మొగుళ్లపల్లి పీహెచ్‌సీఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, సర్పంచ్ చదువు మధుర, ఉప సర్పంచ్ వంగ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా 58 మందికి పరీక్షలు నిర్వహించి, ఇద్దరి రక్త నమూనాలు సేకరించారు. అనంతరం డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ, జ్వరంతోపాటు, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలు మాత్రమే తినాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, కార్యదర్శి సువర్ణ, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ వర్కర్లు రజిత, కవిత, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సతీశ్‌రెడ్డికి అబ్దుల్ కలాం అవార్డు



అవార్డు అందుకుంటున్న సతీశ్‌రెడ్డి

రేగొండ, అక్టోబరు 17 : మండలంలోని రామన్నగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రచయిత కామిడి సతీశ్‌రెడ్డికి అబ్దుల్ కలాం జాతీయ అవార్డును ఉమ్మడి జిల్లా లేబర్ కోర్టు జడ్జి వై సత్యేంద్ర మంగళవారం అందజేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా హనుమకొండలో జాతీయ స్థాయి అబ్దుల్ కలాం టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ సంద్భంగా సత్యేంద్రతో పాటు సీనియర్ సూపరింటెండెట్ ఆఫ్ ఎస్ఎస్ కోర్ట్ అంజనీకుమారి, ఫౌండర్ వెనిశెట్టి రవికుమార్, అవోపా జిల్లా గవర్నర్ అవార్డుతో పాటు ప్రసంశా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్‌రెడ్డిని సర్పంచ్ బీక్యానాయక్, ఉపాధ్యాయులు అభినందించారు.



బీఆర్‌ఎస్ నూతన గ్రామ కమిటీ సభ్యులు

## బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రమేశ్

గణపురం, అక్టోబర్ 17 : బీఆర్‌ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గాంధీనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మామిడి రమేశ్ యాదవ్‌ను, ఉపాధ్యక్షుడిగా పబ్బ రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మారగాని సరస్వతీ శ్రీనివాస్, నాయకులు బైరగాని కుమారస్వామి, రత్నం రవి, పొనగంటి చందర్‌రావు, బొట్ల స్వామి, కూతురు రమణ, గుండు లలితా శంకర్, బినవేణి లక్ష్మీరాజయ్య, సదయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న గండ్ర గౌతమ్ రెడ్డి

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 17 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్‌కాలనీ ప్రజలు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాతను జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్ రెడ్డి మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ లట్ట రాజబాబు, లక్ష్మారెడ్డి, రమేశ్, పూర్ణచందర్, రాము, బీఆర్‌ఎస్ నాయకులున్నారు.

**మహదేవపూర్‌లో..**

మహదేవపూర్ : మండల కేంద్రంలోని గర్భగౌరీ ఆలయ ఆవరణలో, శివాజీ చౌక్, దుబ్బగూడెం, బెగ్లూర్‌లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రనిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు మోటం వెంకటేశ్వర్లు, నరసింహస్వామి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కాళేశ్వరంలో..**

కాళేశ్వరం : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శుభానంద, మహాసరస్వతీ ఆలయంలో మంగళవారం అమ్మవార్లు చంద్రఘంట మాతగా దర్శనమిచ్చారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బుధవారం కూష్మాండ మాతగా అలంకరణ చేయనున్నట్లు అర్చకులు తెలిపారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **NARSAMPET Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **GUGULOTHU LAXMI, W/O. SHANKAR,** Resident of # 1-116, (V) Suryanaik thanda, Gangireni Gudem, (M) Shyampet, Dist. HNK. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

ములుగు జిల్లా పరిధిలోని సబ్ రిజిస్ట్రారు కార్యాలయం ములుగు జిల్లా ప్రజా పరిషత్ ములుగు మండల ప్రజా పరిషత్ మరియు మండలము ములుగు గ్రామ పంచాయితీ మరియు గ్రామము మల్లంపల్లిలోని సర్వే నెం. 268/2అ లో స్థలం విస్తీర్ణం: 484 చ.గజములు లేక 406.56 ఈ.మీటర్లు గల ఆస్తికి హద్దులు: తూర్పు: గుగులోతు శంకర్ గారి స్థలం, పడమర: యన్.హెచ్. 163 రోడ్డు, ఉత్తరం: గుగులోతు శంకర్ గారి స్థలం, దక్షిణము: డి.ప్రదీప్ గారి స్థలం.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **BHUPALPALLY Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **JANGAM NARESH, S/O. RAJA KOMURAIAH,** Resident of Jangedu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మండలం భూపాలపల్లి, మండల ప్రజాపరిషత్ భూపాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ భూపాలపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, ఉప జిల్లా ములుగు, ఏరియాకు చెందిన మౌ.జే. జంగేడు, శివారులోని సర్వే నెం. 364/1/2 లో భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని వార్డు నెం. 22 లో గిఫ్ట్‌గా ఇచ్చిన నివాస ప్లాటు మొత్తం విస్తీర్ణం: 480 చ.గ.లు లేక 401.34 చ.మీటర్లు గలది. హద్దులు: East: జంగం రమేష్ గారి ఇల్లు, West: వంగ కుమారస్వామి గారి ఇల్లు, North: జంగేడు రోడ్డు, South: ఇతరుల భూమి.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117